కథ

# నరుడా...ఏమి నీ కోరిక!

విజయార్కె



స్టోర్‌రూమ్‌లో పేరుకుపోయిన పాతసామానులను దులిపే కార్యక్రమం పెట్టుకున్నాడు గోపాలం. ఆ రోజు ఆదివారం. తీరిగ్గా కాఫీ, టిఫిన్లు లాగించి స్టోర్‌రూమ్‌లోకి వెళ్లాడు. రెండు అంగుళాల మేర దుమ్మూ, దాని కజిన్ అయిన ధూళీ పేరుకుపోయాయి. అతికష్టమ్మీద దులుపుడు కార్యక్రమం మొదలెట్టాడు.

దూరంగా పాతకాలం ట్రంక్‌పెట్టె, బహుశ బామ్మది అయివుంటుంది. ఆవిడ పోయి పదేళ్లు దాటుతుంది. సొంతిల్లు కావడం మూలాన, పాత సామాన్లు, పనికిరాని సామాన్లు ఇక్కడే పడేయడం మూలాన, దాన్ని కదిలించే అవకాశం రాలేదు.

ఆ ట్రంక్‌పెట్టెలో ఏముండి వుంటుంది?

బామ్మకు దైవభక్తి ఎక్కువ. అప్పుడప్పుడు తనకు దేవతలు కనిపించేవారని, కనిపించి, తన కోరికలను అడిగి తెలుసుకొని తీర్చేవారని చెబుతూ, చెబుతూ, తన చివరికోరిక ఏమిటో చెప్పకుండానే కన్నుమూసింది.

గోపాలం ఫ్లాష్‌బాక్‌లో నుంచి బయటకువచ్చి ట్రంక్‌పెట్టె దగ్గరికి వెళ్లి, అతి కష్టమ్మీద ఆ ట్రంక్ పెట్టెను గది మధ్యకు చేర్చాడు. తుప్పుపట్టి వుందా ట్రంకు. దాని తాళం వచ్చేలా అనిపించ లేదు. తాళం చెవులు ఎక్కడున్నాయో...

చుట్టూ వెతికి, దూరంగా వున్న సుత్తిని తీసుకువచ్చి దబదబ మంటూ నాలుగు బాదుళ్లు బాదాడా తాళంమీద. తాళంకప్ప వూడిపోయింది. మెల్లిగా ట్రంక్‌మూత తీశాడు. రామ్‌సే బ్రదర్స్ హారర్ సినిమాల్లోని మ్యూజిక్‌లా అనిపించింది మూత తెరుస్తుంటే వచ్చే చప్పుడు వింటుంటే!

లోపల బామ్మ చీరలు, ఆమె వాడిన వెండివస్తువులూ వున్నాయి. ఇంకా అడుక్కి చేయి పెట్టగానే ఓ వింతవస్తువు తగిలింది. దీపంలా వుంది. 'ఓహో దేవుడి దగ్గరపెట్టే దీపం కాబోలు అనుకున్నాడు. వింతగా మెరుస్తుందది. దుమ్ము పట్టింది కదా... తుడుద్దామనుకొని, చేయితో రుద్దాడు.

అంతే...

పెద్ద వెలుగు...కళ్లు మిరుమిట్లు గొలిపేలా... భయంతో కళ్లు మూసుకున్నాడు.

"నరుడా... ఏమి నీ కోరిక..." అన్న మాటలు విని, మెల్లిగా కంగారుగా, భయంగా కళ్లు తెరిచాడు.

ఎదురుగా ఓ స్త్రీ. అచ్చు 'పాతాళభైరవి'లో దేవతలా.

"నువ్వు...మీ... మీరెవరు?"

"పాతాళభైరవిని"

"అంటే ఎన్టీఆర్, ఎస్వీఆర్...ఆ సినిమాలోని..."

"అవునవును..."

"మీరిక్కడ..."

"మీ బామ్మ మంచి భక్తురాలు...నా సినిమాను వందసార్లు చూసింది. అందుకే మెచ్చి నా దీపం మా బామ్మ దగ్గరికి వచ్చేలా చేశాను. దీపం రుద్దితే నేను ప్రత్యక్షమవుతానని చెప్పాను మీ బామ్మకు. ఆ నిజం విని ఆనందంతో తట్టుకోలేక మీ బామ్మ స్వర్గస్తురాలైంది. అప్పట్నుంచి ఇక్కడే పడివున్నాను. చెప్పు నరుడా... ఏమి నీ కోరిక?

"అంటే నేను ఏది అడిగినా తీరుస్తావా?

"తప్పకుండా..."

గోపాలం ఆలోచిస్తూ వుండిపోయాడు. తనకేం కోరికలున్నాయో గుర్తు తెచ్చుకుంటున్నాడు. సరిగ్గా అప్పుడు గుర్తుకొచ్చింది తిలోత్తమ... తన క్లాస్‌మేట్... కానీ తనకంటే రెండు అంగుళాల పొడవు, మంచితెలుపు... అందమైన రూపం... ఆమెతో ఫ్రెండ్షిప్ చేయాలని ఎంతగా ప్రయత్నించినా కుదర్లేదు...ఇప్పుడాకోరిక కోరితే...

"పాతాళభైరవీ..."

"చెప్పు నరుడా...ఏమి నీ కోరిక?"

"తిలోత్తమ నాతో పిచ్చ ఫ్రెండ్షిప్ చేయాలి... నేనంటే యమ లైకింగ్ అవ్వాలి..."

"ఇంద్రుడి వల్ల ఇబ్బంది అవుతుందేమో..." పాతాళభైరవి సందేహించింది.

"అయ్యో... ఆ తిలోత్తమ వయసు కొన్నివేల సంవత్సరాలు వుంటుందేమో... నేనడిగేది మా క్లాస్‌మేట్ తిలోత్తమ"

"దివ్యదృష్టితో చూసి, వెంటనే

"తథాస్తు" అంది.

"థాంక్యూ పాతాళభైరవి..."

"నరుడా...ఇది నీ మొదటి కోరిక... ఇంకా రెండు కోరికలు మాత్రమే కోరే అవకాశం వుంది — ఆ తర్వాత నేను మా లోకానికి వెళ్లిపోతా... ఎన్టీఆర్, ఎస్వీఆర్ కూడా ఇక్కడలేరు... అక్కడ నా కోసం ఎదురుచూస్తున్నారు.

"అలాగే"

పాతాళభైరవి మాయమైంది. దీపాన్ని జాగ్రత్తగా ట్రంక్‌లో పెట్టాడు.

★ ★ ★

"హాయ్ గోపూ..." అంటూ గోముగా దగ్గరికొచ్చింది. పైగా "ఇవ్వాళ్టినుంచి మనిద్దరం మంచి స్నేహితులం" అంది చేయిచాస్తూ తిలోత్తమ.

పొంగిపోయాడు గోపాలం. పాతాళభైరవికి మనసులోనే కృతజ్ఞతలు చెప్పుకున్నాడు. క్లాసులో అందరూ వీళ్ల స్నేహాన్ని చూసి ఈర్ష్య పడుతున్నారు. గోపాలానికి ఎంత సంతోషంగా వుందో చెప్పనవసరం లేదు.

వాళ్ల ఫ్రెండ్షిప్ బ్రహ్మాండంగా కొనసాగుతోంది. కానీ ఎందుకో గోపాలానికి అసంతృప్తి మొదలైంది. ఓసారి తిలోత్తమలో తనకున్న ఫ్రెండ్షిప్‌తో "ఐ లవ్యూ" అన్నాడు. అంతే చెంప పగలగొట్టి "సారీ గోపూ... మనం మంచి ఫ్రెండ్స్‌మి...లవ్వర్స్‌మి కాదు" అంటూ తిలోత్తమోపదేశం చేసింది.

ఉక్రోషంగా రగిలిపోయాడు. పాతాళభైరవి తనని మోసం చేసిందా? అప్పుడాలోచించాడు. తాను కోరుకుంది తిలోత్తమతో ఫ్రెండ్షిప్. వెంటనే స్టోర్‌రూమ్‌కు వచ్చి, ట్రంక్‌పెట్టె ఓపెన్‌చేసి దీన్ని రుద్దాడు.


"నరుడా...ఏమి నీ కోరిక" అంటూ పాతాళభైరవి ప్రత్యక్షమయింది.

"నన్ను తిలోత్తమ పిచ్చపిచ్చగా ప్రేమించాలి" అన్నాడు.

"తథాస్తు" అంది పాతాళభైరవి.

"మరుసటిరోజు తిలోత్తమ గోపాలం దగ్గరికి వచ్చి అతని చేతులు పట్టుకొని నన్ను క్షమించు గోపూ... ఇవ్వాళ్టినుంచి మనిద్దరం పిచ్చపిచ్చగా ప్రేమించుకుందాం... నాకు నువ్వు... నీకు నేను... రా...గోపాలం ప్రేమించుకుందాం... అంది తమకంగా అతడ్ని అల్లుకుపోతూ...

పిచ్చిగా అండర్‌వేర్‌తో రోడ్డుమీద పరుగెట్టాలన్న కోరికను బలవంతాన అణుచుకున్నాడు.



టీచర్ : ఒరేయ్ రాముా ఏడో ఎక్కం చెప్పరా!
రాము : ఉండండి టీచర్ నా దగ్గర 'కాలిక్యులేటర్' ఉంది. చూసి రెండు నిముషాల్లో చెప్తా.

పి.అవంతి
సికింద్రాబాద్

"తిలూ...అన్నాడు తమకంగా"

"గోపూ..." అంది ముద్ద ముద్దగా ముద్దు ముద్దుగా.

"ఐ లవ్యూ తిలూ..."

"ఐ టు యూ... గోపూ..." అలా అరగంట రోడ్డుమీదే ప్రేమించేసుకొని ట్రాఫిక్ కానిస్టేబుల్ కేకవేయడంతో లొకేషన్ మార్చేశారు. అలా వాళ్లప్రేమ వీరలెవల్లో మొదలైంది. ఎక్కడచూసినా వాళ్ల ప్రేమటాపికే...ఎంత ప్రేమ... ఎంత ప్రేమ... పార్కులు, సినిమాహాళ్లు... రెస్టారెంట్లూ ఏవీ వదిలిపెట్టలేదు. అలా రోజులు గంటల్లా, గంటలు నిమిషాల్లా... నిమిషాలు క్షణాల్లా గడిచిపోయి, ఐస్‌ఫ్రూట్‌లా కరిగిపోయాయి. ఈ ప్రేమ, పార్కుల వెంట గెంతులూ... గోపాలానికి విసుగుపుట్టింది. హాయిగా తిలోత్తమని చేసుకుంటే తమ జీవితం ఎంత బావుంటుంది. తాము 'మేడ్ ఫర్ ఈచ్ అదర్'లా వుంటారు.

అవును... తిలోత్తమకు తనంటే ప్రేమ. ఈ విషయాన్ని ఆమెముందు కదపాలి... మామూలుగా కాదు... కాలేజీలో అందరిముందూ ఆమెచేత "నేను నిన్ను పెళ్లి చేసుకుంటాననిపించాలి".

అనుకున్నట్టుగా తెల్లారి కాలేజీలో అందరి ముందు పెళ్లి ప్రపోజ్ తెచ్చాడు. అంతేకాదు. ఆమె నడుంమీద చేతులేసి "తిలూ.. మనిద్దరం పెళ్లి చేసుకుందాం... ఏమంటావు" అని అడిగాడు. ఫ్యూచర్ రెస్పాన్స్ తెలియక!

'చెంపమీద చెళ్లుమనిపించి చెప్పింది. మనం మంచి ప్రేమికులం... పిచ్చ పిచ్చగా ప్రేమించుకుందాం... పెళ్లంటే మాత్రం ఛీరేస్తా...బేక్కర్ అంటూ ఢాకూ రాణిలా వెళ్లిపోయింది" తిలోత్తమ.

## కథ

జుత్తు పీక్కోవాలన్నంత కోపం వచ్చింది. ఎంత అవమానం... తన ఈ అవమానానికి కారణం పాతాళభైరవి. తనని ఇంతగా ప్రేమించిన తిలోత్తమ తనని కాదంటుందా? పెళ్లి చేసుకోనంటుందా? తన బ్యాంకు బ్యాలెన్సులు తరిగిపోయాయి. తనెంత ఖర్చుపెట్టాడు. ఛా...తిలోత్తమని ప్రేమించి. తన క్షవనం తనే చేసుకున్నందుకు తను "రౌరవాది నరకాలు" అనుభవించాలి అనుకున్నాడు.

తథాస్తు దేవతలు పైనుంచి ఈ మాటలు విని తథాస్తు అన్నారు. మేఘాల మధ్యనుంచి వెళుతూ...


★ ★ ★

గోపాలం ట్రంక్‌పెట్టె ఓపెన్‌చేసి యాజిటీజ్‌గా దీపాన్ని రుద్దాడు. నరుడా... చివరిసారిగా ఏమి నీ కోరిక... అని అడిగింది పాతాళభైరవి.

నువ్వు వరమిచ్చినట్టుగా నన్ను పిచ్చపిచ్చగా ప్రేమించిన ఆ తిలోత్తమ అందరి ముందు నా చెంపలు వాయించింది. ఏడుపు గొంతుతో అన్నాడు గోపాలం.

"నరుడా... నీ కోరిక తిలోత్తమ నిన్ను ప్రేమించాలనే కదా... పెళ్లి ఎలా చేసుకుంటుంది... ఎదురు ప్రశ్నవేసింది పాతాళభైరవి.

తన చెంప తనే వాయించుకోవాలన్నంత కోపం వచ్చింది. "అయ్యో మిస్టేక్ జరిగింది...ఈసారి ఆ తిలోత్తమ నన్ను పెళ్లిచేసుకోవాలి..." అన్నాడు గోపాలం.



తండ్రి : ఒరేయ్ బాబీ నువ్వు 'తండ్రిని మించిన తనయుడు' అని అనిపించుకోవాలిరా!

బాబీ : అందుకేగా నేను స్కూలెగ్గొట్టి సినిమా వెళ్ళేది, ప్రక్కవాళ్ళతో అబద్ధాలు చెప్పేసి, గరల్‌ఫ్రెండ్‌తో షికార్లు కొట్టేదీ... విసుగ్గా అన్నాడు.

**— జొన్నకూటి ప్రశాంతి, గుంటూరు.**

అందరి ముందు 'నో' అన్న తిలోత్తమ తనని పెళ్లి చేసుకుంటే అది తన విజయం...తనకు గర్వకారణం అనుకున్నాడు పూర్‌ఫెలో గోపాలం.

"తథాస్తు..." అంటూ దీపంతో సహా మాయమైంది పాతాళభైరవి.

★ ★ ★

పాతాళభైరవి ఇచ్చిన వరం వృధాకాలేదు. తిలోత్తమ గోపాలాన్ని పెళ్లి చేసుకుంది.

తథాస్తు దేవతల "తథాస్తు" వృధాకాలేదు. పెళ్లయిన గోపాలం భార్యాబాధితుడై...రౌరవాది నరకాలు భూలోకంలో అ...ను...భ...వి...స్తూ...నే...వున్నాడు.

ఈ మధ్యే హైద్రాబాద్‌లో ఏర్పాటైన భార్యా బాధితుల సంఘంలో కూడా జాయిన య్యాడు.

సర్వేజనా భార్యాబాధితుడైన గోపాలం లాంటివాళ్లు తప్ప అందరూ సుఖినో భవంతు...

అన్నట్టు మీకు పాతాళభైరవి ప్రత్యక్షమైతే కనుక ఇలాంటి కోరికలు కోరుకోకండే...!

★


**ఆంధ్ర రాష్ట్ర భక్త మహాశయులకు ఒక దైవాంశమయిన సుస్వాగతము**

తమిళ రాష్ట్రములో యుండు మిక్కలి ప్రఖ్యాతి కెక్కిన సమయపురం దయాపరులైన శ్రీ ముత్తుమారి అమ్మవారి కృపవల్ల గత 25 సంవత్సరములుగా తమిళ రాష్ట్ర భక్త జనుల యొక్క కుటుంబములోను, జీవితములోను సకల సుభిక్షములు, ఐశ్వర్యములు ఏర్పరచి తమిళ రాష్ట్రజనుల మధ్య చెదరని పేరు, ప్రతిష్ఠలు పొంది స్వర్గీయులైన మహారాజ రాజశ్రీ **ఎస్. భగవతీ అమ్మవారి** కుమారుడు మరియు పారంపర్య వృత్తి వారసులయిన సమయపురం శ్రీ మహాశక్తి ఆశీస్సులు పొందిన దేవి ఉపాసకులు, వేద వాక్కులైన**శ్రీ ల శ్రీ ఎస్. శాస్త్రీ దాస్ స్వాముల వారి** యొక్క దైవ కృప వలన తమ కుటుంబములోను, జీవితములోను ఉన్న మంచి, చెడులు తెలుసుకోవటానికి, భవిష్యత్తు గురించి తెలుసుకోవటానికితమ న్యాయమైన తలంపులు





విజయవంతమవుటకును, వివాహములో ఆటంకములు ఉన్న ఆడవాళ్లు, మొగవాళ్లును వివాహమయ్యి అనేక సంవత్సరములుగా సంతాన ప్రాప్తి లేనివాళ్లును చేయుచున్న వృత్తి, ఉద్యోగములో అభివృద్ధి లేని వాళ్లును, మరియు తమ కుటుంబములో యుండు అన్ని విధమైన సమస్యలకు స్వాముల వారిని నేరులో దర్శించి, అమ్మవారి కృపను పొంది, తమ కుటుంబములోను, జీవితములోను అన్ని విధమైన అభివృద్ధులు, లాభములు అష్టలక్ష్మి కటాక్షములు, సకల సౌభాగ్యములు పొందండి.

తాము స్వయముగా రాలేని వారు తమ పేరు, వయస్సు, సమస్యలు, కోరికలు ఏమిటనేది వివరముగాను, క్లుప్తముగాను ముఖ్యముగా తెలుగులో రాసి తమ చిరునామతో రెండు రూపాయలు కవరును జతపరచి SRI S. SASTHRI DASS SWAMIGAL, SAKTHI NILAYAM, P.O. BOX NO. 619, TRICHY - 620 008. TAMIL NADU. అనే చిరునామకు పంపించినచో దానిని అమ్మవారి విశేషమైన పూజలో యుంచి అమ్మవారి దైవ వాక్యమును, ప్రసాదమును పంపించ బడును. గమనిక : స్వాముల వారిని ప్రతి శుక్రవారము Sakthi Nilayam, No. 44, Chinnakammala Street, Trichy - 620 008. అనే విలాసములో సంప్రదించండి.

**మీ సమస్యలను లోపములను అన్నియు తెలుగులో మాత్రమే వ్రాయండి**